

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,26 జూన్ 2025 | 8 పేజీలు


### ఆధ్యాత్మిక కేంద్రంగా
## పుష్కర్‌ఘాట్ల అభివృద్ధి
### -మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం,ఆధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ల అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా ప్రజలు ఎంతో పోరాట పటిమ సాధించుకొని అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం గోదావరి జిల్లా కే కాక కడియం లంక, హెవలాక్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనుసంధానిస్తూ బ్రిడ్జి లంక పైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.కడియాపు లంక నర్సరీలను ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దటం జరుగుతుందని అన్నారు. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి డిపిఆర్ నివేదిక తయారు చేసుకొని కేంద్ర మంత్రివర్యులు గజేంద్ర సింగ్ షెకావత్ అనుమతితో సుమారు రూ.94 కోట్ల 44 లక్షల నిధుల అంచనవ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్ట్, గోదావరి పరివాహక ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారం చుట్టటం జరిగిందని ఆయన అన్నారు. ఎంతోమంది ఆలోచనలు, ఆచరణలు అంది పుచ్చుకొని కార్యరూపం దాల్చిందని అన్నారు. జూన్ 26వ తేదీ అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్

- తరువాయి 2లో..

## విపత్తుల సహాయక చర్యల సన్నద్ధతపై సమీక్ష



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రుతుపవనాలు, గోదావరి వరదలు భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన సహాయక చర్యల పట్ల అన్ని శాఖలు సన్నద్ధత చర్యల పట్ల అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు రుతుపవ నాలు గోదావరి వరదలు భారీ వర్షాల మూలంగా సంభవించే విపత్తులను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విపత్తుల సహాయక చర్యల పట్ల ప్రతి శాఖ సమాయత్తం కావాలని ఆయన సూచించారు. గోదావరి తీరం వెంబడి ఉన్న మండలాలుకు సంబంధించి ప్రతి శాఖ విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై కార్యాచరణ ప్రణాళికలను రచించి కావలసిన రిక్వైర్మెంట్స్‌పై జూలై మొదటి వారంలో నివేదిక కలెక్టరేట్ కు సమర్పించాలని ఆదేశించారు. 1,2,3, ప్రమాద హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ఏయే ప్రాంతాలు మొదటి హెచ్చరికకు, రెండో హెచ్చరికకు, మూడో హెచ్చరికకు, ముంపు బారిన పడతాయో సంబంధిత నివేదికలను ప్రతి శాఖకు సమర్పించడం జరుగుతుందని ఆయన సూచించారు. సుమారు 76 ఆవాసాలు ముంపు బారిన పడే అవకాశం ఉందన్నారు.యొక్కకేటగిరిల వారీగా సహాయక చర్యలకు మత్స్యశాఖ బోట్లను లైఫ్ జాకెట్లను, గజ ఈతగా ళ్లను నియమించాల న్నారు. అదేవిధంగా డోర్ టు డోర్ సహాయక చర్యలకు గాను పడవలను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ రహ దారులు భవనాలు శాఖ అధికారులు రోడ్లు గండ్లు పడకుండా చూసుకోవాల న్నారు. ఏటిగట్టు బలహీనంగా ఉన్నచోట్ల సైనింగ్ బోర్డులను ఏర్పాటు చేస్తూ గట్లు పటిష్టతకు ఇసుక సంచులను శబ్దం చేసుకోవాలని

- తరువాయి 2లో..



## డిప్యూటీ సీఎం పవర్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో
## పటిష్ట భద్రతా చర్యలు
### –కలెక్టర్ ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**అఖండగోదావరిప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, పోలీసు వ్యవస్థ ఆధ్వర్యంలో పటిష్టభద్రతా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో అఖండ గోదావరితదితర ప్రాజెక్టుల నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాఎస్పీ డి.నరసింహ కిషోర్‌తో కలిసి ఆమె సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ... గురువారం ఉదయం పుష్కర ఘాట్‌లో అఖండ గోదావరిప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం బొమ్మూరులోని సైన్స్ మ్యూజియాన్ని మంత్రులు,ప్రజాప్రతినిధులతోకలిసిప్రారంభిస్తారన్నారు. అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ భవనానికి శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. ఉపముఖ్యమంత్రి, కేంద్రమంత్రి ఇతర మంత్రుల, ప్రజా ప్రతినిధులు పర్యటన నేపథ్యంలో

- తరువాయి 2లో..

## పోలీసులు విశ్వాసం పెంచేలా విధులు నిర్వర్తించాలి
### - జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్





**కాకినాడ,మేజర్‌న్యూస్ :**కాకినాడజిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో నెల వారి నేరాల సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ సమావేశంలో మహిళా, బాలికల మిస్సింగ్ కేసుల, ప్రాపర్టీ ఆఫెన్స్, పాత గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, ఫోక్సో కేసులు, రేప్ కేసులు, ఎన్డిపీఎస్, సైబర్ క్రైమ్ కేసులపై సమీక్ష చేపట్టారు. ప్రతి అధికారికి వారి పరిధిలోని కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.మహిళలపై నేరాలు మరియు మిస్సింగ్ కేసులపై వేగవంతమైన స్పందన అవసరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఇటువంటి కేసుల్లో వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని, బాధితులకు న్యాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాట్రిమోనియల్ సమస్యలు, కుటుంబ కలహాలు వంటి అంశాలను శాంతియుతంగా పరిష్కరించాలని, అవి శారీరకదాడి కేసులుకు దారితీయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.మహిళా పోలీస్ స్టేషన్ పనితీరు, వన్ స్టాప్ సెంటర్లు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాల ద్వారా పొందుతున్న ఫలితాలపై సమీక్ష జరిగింది.10 ఏళ్ల లోపు బాలికలు, 60 ఏళ్లు పైబడిన మహిళలపై జరుగుతున్న వేధింపులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఆస్తి దొంగతనం నేరాలపై నమోదైన కేసులు అధికంగా ఉన్న పోలీస్ స్టేషన్లను గుర్తించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పదే పదే నేరాలు చేసే నిందితులను బైండ్ ఓవర్‌లు చేయాలని, ఆర్గనైజ్డ్ క్రైమ్ చట్టాల కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నేర నివారణకు సీసీ కెమెరాల ఏర్పాట్లను పెంచాలని, నైట్ బీట్‌లు పెంచి టెక్నాలజీ ఆధారిత పరికరాలు వాడాలని సూచించారు.

- తరువాయి 2లో..

## ఆక్రమణలు తొలగింపు ప్రక్రియలో వ్యత్యాసం చూపకండి
### - ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆక్రమణలు తొలగించడంలో వ్యత్యాసాలు లేకుండా చూడాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచించారు. బుధవారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి, ఏజెన్సీ ప్రాంతంలో ఆక్రమణలు తొలగింపు ప్రక్రియలో ఎవరిని వ్యత్యాసం చూపకుండా అందరినీ సమానంగా చూడాలని ఎమ్మెల్యే శిరీషదేవి అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో రంపచోడవరం తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ తాసిల్దార్ జిలాని, ఆర్ఐ నిర్మల కుమారి, సర్వేయర్‌లు, సచివాలయాల

- తరువాయి 2లో..

## ఆంధ్రప్రదేశ్ పి.జి.ఈ.సెట్ -2025లో

# ఆదిత్య ఫార్మసీ కళాశాలల విద్యార్థుల ప్రతిభ



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెంలో గల ఆదిత్య ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఏ. పి. పి.జి.ఈ.సెట్ - 2025 రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్ష లో అద్భుతమైన ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంకుతో పాటుగా పలు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఆదిత్య ఫార్మసీ కళాశాల విద్యార్థిని మల్లిపాటి సుమిత్ర రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంక్ సాధించడంతో పాటు ఎం ఫార్మసీ మరియు ఎం.టెక్ ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన నైపర్ జె.ఈ.ఈ. పరీక్షలో కూడా అర్హత సాధించినట్లు తెలియజేసారు. ఆదిత్య ఫార్మసీ కళాశాలల విద్యార్థులు ఏ. పి.పి.జి.ఈ.సెట్ - 2025లో మొత్తం 35 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఆదిత్య విద్యార్థులు సాధించిన ర్యాంకులు వరుసగా 12, 83, 92,199, 239, 388, 388, 439, 492, 492, 500,624, 692, 860, 1063, 1182, 1444, 1444, 1444, 1761, 1761, 1915, 2546, 2546, 2828, 2967 వంటి అత్యుత్తమ ర్యాంకులు చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విశిష్ట ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని మల్లిపాటి సుమిత్ర, ఆమె తల్లిదండ్రులను ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా యన్. సతీష్ రెడ్డి సత్కరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ విజయానికి మద్దతుగా నిలిచిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్స్ మరియు బోధన సిబ్బంది కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. సతీష్ కుమార్ మరియు ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. కె.రవిశంకర్ పాల్గొని విజేతలను అభినందించారు.

## ఆక్రమణలు తొలగింపు ప్రక్రియలో

# వ్యత్యాసం చూపకండి

మొదటిపేజి తరువాయి

సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైనవారికి, తల్లికి వందనం లబ్ధిదారులందరికీ కూడా పథకం వర్తించేలాగా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రి వద్ద వైద్యం పొందిన దొంకరాయి గ్రామానికి చెందిన సిద్ధి బహదూర్‌కి రూ.97,489, మారేడుమిల్లి మండలం, చట్లవాడ గ్రామానికి చెందిన దూడ స్మిత్ కి రూ.1,51,000, దేవీపట్నం చెందిన శాంతికి రూ.88,000, మరియు గంగవరం మండలం వీరలక్ష్మికి రూ.55,000 లు సీఎం సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే శిరీష దేవి, చిన్నం బాబూ రమేష్ బుధవారం చెక్కులను పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ అధికారులందరూ కూడా ప్రజలతో మమేకమై సఖ్యతతో ఉండి నడుచుకోవాలని సూచించారు. అదేవిధంగా అనారోగ్యానికి గురైతే పార్టీలకతీతంగా పని చేస్తూ సీఎం సహాయ నిధి నుంచి బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, మఠం విజయభాస్కర్, కరకా వెంకటరమణ పెంటపాటి అనంత మోహన్, వై.నిరంజనీదేవి, చవలం బాపన దొర, పండా చెల్లన్న దొర, పతివాడ రమణ, పోశమ్మ తదితర నాయకులు ఉన్నారు.

## డిప్యూటీ సీఎం పవర్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో

# పటిష్ట భద్రతా చర్యలు

మొదటిపేజి తరువాయి

అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతను వారు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యావరణ హితంగా కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని, మంచినీటికి ప్లాస్టిక్ సీసాలను వినియోగించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆర్‌ఎమ్‌సి అధికారులకు సూచనలు చేయడం జరిగింది. పుష్కర్‌ఘాట్‌లో ఈతగాళ్లను, రెస్క్యూబోట్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

ఎలక్ట్రిక్ సేఫ్టీసర్టిఫికెట్లను, డిజాస్టర్‌సేఫ్టీ సర్టిఫికెట్ల ను తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ భద్రత విషయంలో పోలీసు అధికారులు చేపట్టే పటిష్ట భద్రతఏర్పాట్లకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ టి.సీతారామ మూర్తి, అడిషనల్‌ఎస్పీ డి. మురళీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్ర సాంకేతిక మండలి సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ శరత్ కుమార్, ఆర్డీవో ఆర్ . కృష్ణ నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్‌రావు, ఎస్‌డిసి గెయిల్ ప్రేమ్ కుమార్, ఏపీ కాస్ట్ డైరెక్టర్ డాక్టర్ పిఎస్ శ్రీనివాస్‌బాబు, టూరిజంఅధికారి పి వెంకటాచలం, డీఎంహెచ్వో, ఎస్ ఈ ఆర్ అండ్ బి, ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్‌ఘాట్ల అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందదరేశ్వరి ఆధ్వర్యం లో సంయుక్తంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బొమ్మూరు సెంటర్‌నందు ఏర్పాటుచేసినసైన్స్‌మ్యూజియం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అకాడమీకి కూడా శంకుస్థాపన చేస్తారు. ఇది పూర్తిగా ప్రజల సంక్షేమ కార్యక్రమం అని ఆయన అన్నారు. రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ అయిన అఖండ గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు నేడు కూటమి ప్రభుత్వం ద్వారా సహకారం అవుతుందని తెలిపారు. హెవెలాక్ బ్రిడ్జి పునర్నిర్మాణం, పుష్కర గట్ల అభివృద్ధి అన్ని రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయడమే కాకుండా , భవిష్యత్తులో టూరిజం హబ్ గా రూపుదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, పూనుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్టుని అమలు చేయటం గోదావరి జిల్లా ప్రజలకి ఎంతో ఆనందాన్ని ఇస్తున్న విషయం అన్నారు. టూరిజం హబ్ గా అభివృద్ధి అనంతరం అనేక ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. పర్యటక రంగంలో తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలను అనుసంధానం చేయు నిర్మాణానికి పూనుకున్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఔన్నత్యానికి ఈ సందర్భం నిదర్శనమని ఆయన అన్నారు. టెక్నాలజీ పరంగా అన్ని జాగ్రత్తలు తోనే ప్రాజెక్టు నిర్మాణం పటిష్టంగా పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. నగరంలో మురికి నీరు కలుషితం కాకుండా అమృత సరోవర్ అనే పథకంతో మూడు కోట్ల రూపాయలతో ప్రాజెక్టు చేపట్ట వలసినఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, రెవెన్యూ, పోలీసు, ఆర్ ఎమ్‌సి, పర్యాటక, తదితరశాఖల అధికారులతో కూడి పరిశీలించారు.

## విపత్తుల సహాయక చర్యల

# సన్నద్ధతపై సమీక్ష

మొదటిపేజి తరువాయి

జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. మూడు నెలలపాటు ప్రతి శాఖ అప్రమత్తం కావాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే స్పందించే రాష్ట్ర విపత్తుల స్పందన దళం బృందాన్ని స్థానికంగా ఏర్పాటుచేసిఆస్తి ప్రాణనష్టాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు గైకొన్నామన్నారు. జిల్లా పౌర సరఫరాలు విభాగం వారు చౌక ధరల దుకాణాలలో నిత్యావసరాలు, కిరోసిన్, బఫర్ నిల్వలు చేసుకుని ముంపు బాధితులకు ఆహార భద్రతా పరంగా అండగా నిలవాలన్నారు. గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం ఇంజనీర్లు సురక్షిత త్రాగునీటిని అందించాలన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ తమ ఆసుపత్రులలో జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని, అత్యవసర మందులు సిద్ధం చేస్తూ అంబులెన్స్ సౌకర్యాన్ని సిద్ధపరచుకోవాలన్నారు. ప్రతి శాఖ ఎటువంటి సమన్వయ లోపాలకు తావు లేకుండా సహాయక చర్యలు పట్ల అప్రమత్తంగా ఉండాలనిఆయన స్పష్టంచేశారు గతంలో సంభవించిన విపత్తులలోశాఖల మధ్య సమన్వయ లోపాలు కనిపించాయని అటువంటి సమన్వయలోపాలు పునరావృతంకాకుండా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ఆస్తి ప్రాణ నష్టాలకు తావు లేకుండా సహాయక చర్యలలో పూర్తిగా నిమగ్నం కావాల్సిందన్నా రు. పశుసంవర్ధక శాఖ పశువులకు పునరావాసం కల్పించి టోటల్ మిక్సర్ రేషన్ (టిఎంఆర్) పశు గ్రాసాన్ని సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు జిల్లాలో ఉన్న పునరావాస్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాద విపత్తుల స్పందన సంస్థవారు రోడ్లపై పడిన వృక్షాలను త్వరితగతిన తొలగించి రహదారుల రాకపోకల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలన్నారు. వరదలు విపత్తులు నేపథ్యంలో సిబ్బంది 24/7 సహాయక చర్యల విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి.కృష్ణారావు మాట్లాడుతూ పోలీస్ శాఖ సహాయ చర్యలకు సన్నద్ధంగా ఉందని, వరదలు ఎదుర్కొనే దిశగాశాఖల సమన్వయసమన్వయంతో సమాయత్తం అయ్యిందన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## పోలీసులు విశ్వాసం పెంచేలా

# విధులు నిర్వర్తించాలి

మొదటిపేజి తరువాయి

డ్రోన్ టెక్నాలజీని ఓపెన్ ఏరియాల నిఘా కోసం వినియోగించాలని, మొబైల్ ఫేస్ రీకగ్నిషన్ పరికరాలు, ఫింగర్‌ప్రింట్ స్కానర్లను నైట్ రౌండ్లలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ భద్రత కోసం బ్లాక్ స్పాట్స్ గుర్తించి, పీక్ అవర్స్‌లో పోలీసు సిబ్బందిని నియమించాలి అని, నేషనల్ హైవేల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. స్పీడ్ గన్‌ల వాడకాన్ని పెంచాలని, హైవే డ్యూటీలో బాడీ వాన్ కెమెరాలు ధరించాలని పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో ముద్దాయిలను గుర్తించి, వారిపై మళ్లీ మళ్లీ నేరాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏలూరు ఐజిపి జీవిజి అశోక్ కుమార్ పాల్గొని, జిల్లా స్థాయిలో జరుగుతున్న చర్యలను సమీక్షించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

అన్ని పోలీస్ స్టేషన్లలో లైవ్ ఇష్యూ రిజిస్టర్ కొనసాగిస్తూ, దీనిని ప్రస్తుతం ఉన్న సమస్యలను నమోదు చేసి, వాటి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే, ప్రజలతో మరింత సానుకూలంగా మెలగాలని, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. గత నెలలో ఉత్తమ పనితీరును కనబరిచిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించడం జరిగింది.

ఈ సమీక్షకు అదనపు ఎస్పీ పరిపాలన ఎంజెవి భాస్కరరావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పీ శ్రీహరిరాజు, డీసీఆర్బీ సిఐ పి.ఈశ్వరుడు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్స్, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్య ప్రలోభాలకు యువత గురి కాకూడదు



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అబ్యూస్ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం టి.ఎస్.ఎన్.బి ఫంక్షన్ హాల్ నందు మాదక ద్రవ్యాలపై రావులపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ శేఖర్‌బాబు, కొత్తపేట ఎక్సైజ్ సిఐ కాత్యాయని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నాయని, అభం శుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్‌కు బానిస అవుతున్నారన్నారు. ఈ ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు నేటి నుంచే పోరాటం మొదలుపెట్టాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించడంలో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎక్సైజ్ సిఐ కాత్యాయిని మాట్లాడుతూ ఇంటర్నెట్ ద్వారా కూడా యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు అవుతున్నారన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అంతా కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన పెంచాలని అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్యపరమైన, మానసికపరమైన నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సేనో టూ డ్రగ్స్ వంటి నినాదాలతో మాదక ద్రవ్యాలపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశములలో ప్రగతి చూపాలి



## – కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తహసిల్దార్లుతో ఆర్.డి.ఓ కార్యాలయములో వివిద రెవెన్యూ అంశములపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ముఖ్యముగా రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ కార్యకలాపాలపై నిర్ణీత గడువులో చర్య తీసుకోవాలని, ముఖ్యముగా ఇండ్ల స్థలములకు సంబందించి సర్వే చేయాలని, సీనియర్ సిటిజన్ కేసులలో ఉత్తర్వులు అమలు జరిగేటట్లు చూడాలని, రీసర్వేకు సంబందించి నిర్ణీత గడువులో దరఖాస్తులపై చర్య తీసుకోవాలని, వ్యవసాయ పనుల నేపద్యంలో కౌలు రుణ అర్హత కార్డులు మంజూరు చేయాలని, వివిధ ప్రభుత్వ శాఖలకు భూములకు సంబందించి ప్రతిపాదనలు పంపించాలని, సూర్య ఘర్ పథకమునకు సంబందించి భూములు గుర్తించాలని, అదేవిధముగా ఆర్.ఒ.ఆర్ కేసులు, నీటి తీరువా వసూళ్ళు, రేషన్ కార్డు దరఖాస్తులు, జాతీయ రహదారుల భూసేకరణ, అభ్యంతరములేని భూముల క్రమబద్ధీకరణ కు సంబందించి ఫ్రీ హెూల్డ్ గ్రామ స్థాయిలో మరియు మండల స్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రీసర్వేలో వచ్చే దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని అదేవిధముగా ఇనాం ఎస్టేట్స్ ఎబోలిషన్ యాక్ట్ పి.ఒ.టి. రికార్డ్ ఆఫ్ రైట్ భూ ఆక్రమణ కేసులలో మరియు వెబ్ ల్యాండ్ తదితర రెవెన్యూ తదితర అంశములలో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్ణీత గడువులో చర్య తీసుకోవాలని ఆదేశించియున్నారు. ఈ సమావేశము నందు పరిపాలనాధికారి, డి.బి.ఏ. చైనులు, వి.జితేంద్ర, ఎస్.ఎల్.ఎన్.కుమారి, పి.త్రినాధరావు, కె.చిన్నరావు, జి.ఆర్.ఠాగూర్, కె.సత్యనారాయణ, కె.చంద్రశేఖర రెడ్డి, కృష్ణ, దుర్గాప్రసాద్ తదితర తహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కిల్ డవలప్‌మెంట్ ల్యాబ్‌కు 30 కంప్యూటర్స్, ఫర్నీచర్ అందజేత





## – ఒ.ఎన్.జి.సి.ఈస్టర్న్ ఆఫ్ షోర్ ఎసర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్ వెల్లడి

**కాకినాడ,మేజర్‌న్యూస్** : రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ ఏర్పాటు చేసిన స్కిల్ డవలప్‌మెంట్ ల్యాబ్‌కు 30 కంప్యూటర్స్ ఫర్నీచర్ ఇంటరాక్టివ్ ప్యానల్ అందించినట్లు ఒ.ఎన్.జి.సి. ఈస్టర్న్ ఆఫ్ షోర్ ఎసర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్ తెలిపారు. కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్. రోడ్లో గల రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ స్కిల్ డవలప్మెంట్ ల్యాబ్ హాల్లో ఒ.ఎన్.జి.సి. సుమారు 3 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ప్యానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ బంగారు కృష్ణమోహన్ స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ చైర్మన్ బోడా ఆనంద్ అధ్యక్షత వహించగా ఒ.ఎన్.జి.సి. ఈస్టర్న్ ఆఫ్ షోర్ ఎసర్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్య క్రమంలో బాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇంకటరాక్టివ్ ప్యానల్‌ను ముఖ్యఅతిధి రత్నేష్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా రోటరీ ఇంటర్ నేషనల్ సంస్థ చేపట్టే సామాజీక సేవా కార్యక్రమాలకు తమ వంతుగా స్కిల్ డవలప్మెంట్ ల్యాబ్ కు 30 కంప్యూటర్స్, ఫర్నీచర్ ఇంటరాక్టివ్ ఫ్యానల్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఒ.ఎన్.జి.సి. డిప్ వాటర్ పోర్టు ఆఫ్ షోర్లో నిర్వహించే కార్యక్రమాలను గురించి సభ్యులకు తెలియజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న రత్నేష్ కుమార్ను సాలువా కప్పి, పూలమాలలు వేసి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్ట్ గవర్నర్లు లక్కరాజు సత్యనారాయణ్ టిక్కు, వీరభద్రారెడ్డి, క్లబ్ సెక్రటరీ దుర్గాప్రసాద్, సీనియర్ సభ్యులు వాకచర్ల సూర్యం, వెంకటేష్, జయేష్దేశాయ్, జి.ఎస్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




**రాజమండ్రి,మేజర్‌న్యూస్** : ఎస్‌బి మోటార్స్ ఆవరణలో లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపుని లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ లైన్‌గ్రంధి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ క్యాంపులో మ్యాక్సీవిజన్ నుంచి వచ్చిన డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు మరియు సాయిరాండెంటల్ హాస్పిటల్ డాక్టర్‌పూజిత ఆధ్వర్యంలో దంత పరీక్షలు మరియు నీరజ డయాబెటిక్ సెంటర్ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాళ్ళకి సలహాలు మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ఎస్. బి మోటార్స్ జనరల్ మేనేజర్ మరియు లైయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త అధ్యక్షత వహించారు. క్లబ్ నుండి రాఘవరావు, అడ్మిన్ వసంతకుమారి, షోరూమ్ మేనేజర్ లునాగేంద్ర, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో పాల్గొన్న వైద్యులందరిని ఘనంగా సత్కరించి జ్ఞపిక నందచేసారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం రాజమండ్రికి చెందిన జ్యోత్సలా సుబ్బలక్ష్మి వెంకట భాస్కరకాంత్, వారి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం చేయించారు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# తహశీల్దార్‌కు కలెక్టర్ ప్రశంస




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 21న నిర్వహించిన యోగాంధ్రకార్యక్రమం విజయవంతంచేసినందుకుఆత్రేయపురం తాసిల్దార్ టీ.రాజేశ్వరరావును జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ప్రసంశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జరిగిన యోగాంధ్ర సక్సస్ మీట్‌లో కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమారు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి తహసీల్దార్ కు ప్రశంస పత్రం అందించారు. కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న తాసిల్దార్‌కు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామాల వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# అంగన్వాడీ నుండి ఒకటో తరగతిలో ప్రవేశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష




**అమలాపురం, మేజర్ న్యూస్** : అంగన్వాడి కేంద్రాలలో పూర్వపు ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలలో చేరి నమోదు అయ్యే విధంగా ఐసిడిఎస్, సిడిపిఓలు ఎంఈఓలు పూర్తి సమన్వయం వహించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు మరియు విద్యా శాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అంగన్వాడీ నుండి ఒకటో తరగతిలో ప్రవేశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని దీనిలో భాగంగా అంగన్వాడీల నుండి ఒకటో తరగతిలో జాయిన్ అయ్యే ప్రతిఒక్కరికి ఈ తల్లికి వందనం లబ్ధిని పొందేలా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉంద న్నారు. ఈ కేవైసీ పెండింగ్ అంశాలపై డిఎల్డిఓ లు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన వారికి లబ్ధిని చేకూర్చాలన్నారు. అంగన్వాడీల నుండి బయటకు వెళ్లేవారు ప్రీస్కూల్ నుంచి ఒకటో తరగతిలో జాయిన్ అయ్యేవారిని సమగ్రంగా గుర్తిస్తూ హేతుబద్ధంగా లబ్ధిని అందించేందుకు ఇరు శాఖలు సమగ్ర డేటాను రూపొందిస్తూ కీలక భూమిక పోషించాలని సూచించారు. అంగన్వాడీల నుండి ప్రీ స్కూలు నుండి బయటకు వెళ్లినవారు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు లేదా ఇతర జిల్లాలు రాష్ట్రాలకు వెళ్లి జాయిన్ అవుతున్నారా అనే కోణంలో విశ్లేషించి సమగ్ర డేటాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటివరకు రెండో తరగతి నుండి పదవ తరగతి వరకు తల్లికి వందనం నిధులు జమ అయ్యాయని, జూలై 1 నుండి ఒకటో తరగతిలో జాయిన్ అయినవారికి తల్లికి వందనం లబ్ధిని ప్రభుత్వం అందించనుందన్నారు. ఈలోపుగా అన్ని ప్రక్రియలు పూర్తిచేసి, అర్హత పొందినవారికి తల్లికి వందనం నిధులు జమ అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన తొమ్మిది కేటగిరీల పాఠశాలల నిర్వహణలో తరగతి గదుల సర్దుబాటు చర్యలను డీఈఓ సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ షేక్ సలీం భాష, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, సమగ్ర శిక్ష ఏపీసి జి.మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు జి.సూర్య ప్రకాశం, సుబ్రహ్మణ్యం ఎంఈఓ లు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# రైల్వే టికెట్ తనిఖీదారు పనితీరు మెరుగుపరచుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ రాంబాబు వావిలపల్లి నేతృత్వంలో టికెట్ తనిఖీ సిబ్బంది సమగ్ర పనితీరు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ అంతటా ఉన్న స్క్వాడ్ ఇన్‌ఛార్జ్‌లు మరియు సౌకర్యాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్లు (టిటిఈ లు) వృత్తి నైపుణ్యం,పనితీరు మెరుగుపరచుకోవాలని అన్నారు. సిబ్బంది తమ విధుల్లో జాగ్రత్తగా ఉండాలని, రాయితీ కోటా దుర్వినియోగం, టికెట్ పేరు మార్పు లేదా గుర్తింపు కార్డులు అందుబాటులో లేకపోవడం వంటి కేసులను అదుపు చేయకుండా చూసుకోవాలని ఆయన కోరారు. రోజువారీ పనిలో అప్రమత్తత అవసరమన్నారు. 2025 ఏప్రిల్ మరియు మే నెలలకు అత్యుత్తమ ప్రదర్శనకారులను సత్కరించడంతో సెషన్ ఘనంగా ముగిసింది. ఉత్తమ పనితీరు కనబరిచిన టిటిఈ లకు వారి అంకితభావం మరియు సేవకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.విజయవాడ డివిజన్‌లోని అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ బి.వి.ఎన్.ఎస్.రవి ప్రసాద్ మరియు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సుస్రత్ ఎం. మందరూప్కర్, 30 మంది సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు విజయోత్సవ వేడుకలు





**అమలాపురం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వ హించిన యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈనెల మూడో తేదీన బీచ్, దేవాలయ యోగాసనాల కార్యక్రమంలో భాగంగా అంతర్వేది సముద్ర తీరం నందు 3వేల మందితో నిర్వహించిన వృక్షాసన భారీ మానవహార యోగాసనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు దక్కిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ యొక్క అవార్డు విజయోత్సవ వేడుకలను స్థానిక గోదావరి భవన్ నందు అధికారులతో నిర్వహించారు. కోనసీమ జిల్లాకు యోగేంద్ర నోడల్ అధికారిగా నియమింపబడ్డ జిల్లా జాయింట్ కలెక్టర్ సారధ్యంలో జిల్లా స్థాయి అధికారులు బృందం అంతర్వేదిలో 3వేల మందితో, వాడపల్లిలో 5 వేలమందితో, ద్రాక్షారామంలో 2 వేల మందితో పాటుగా రైతులు, సీనియర్ సిటిజెన్స్, కార్మికులు వంటి ప్రతి వర్గానికి నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయన్నారు. ఈ సందర్భంగా యోగా ఆంధ్రాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లాకు ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. జిల్లావ్యాప్తంగా మాస ఉత్సవాలలో భాగంగా 22 మండలాలు 4 మున్సిపాలిటీలు పరిధిలో జిల్లాలో సగభాగం అయిన 8 లక్షల మంది 4,650 వేదికలలో యోగాసనాలు వేశారన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదో కాదని, ఈ అవార్డు సాధించడం వెనుక ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు జిల్లాస్థాయి అధికారులను ప్రశంసాపత్రాలు అందించి సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి 'శ్రీఆర్కా చైర్మన్' సారె సమర్పణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ జాతర మహోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం పెద్దాపురం పట్టణంలో గల శ్రీ ఆర్కా హైస్కూల్ చైర్మన్ అరుణ్ నాగేంద్రన్, ప్రిన్సిపల్ జ్యోత్స్న అచ్యుతలు కుటుంబ సమేతంగా సారె సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి శ్రీమరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో సారె సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్కా స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు డ్రోన్లు ద్వారా స్ప్రేయింగ్



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీలో మలేరియా నిర్మూలన కొరకు మలేరియా స్ప్రేయింగ్కు డ్రోన్లు ద్వారా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం గ్రామంలోని సాయి నగర్లో మలేరియా స్ప్రేయింగ్ పైలెట్ ప్రాజెక్టుగా డ్రోన్లు నిర్వహించే విధంగా మలేరియా స్ప్రింగ్ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా నిర్మూలించే విధంగా డ్రోన్లు ద్వారా మురుగునీటి కుంటలలో స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా రంపచోడవరం మండలంలోని రంపచోడవరం చెరువూరు గ్రామాలలో డ్రోన్లు ద్వారా మలేరియా స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. మలేరియా స్ప్రేయింగ్ డ్రోన్ ఖరీదు 10 లక్షల రూపాయలని ఆయన అన్నారు. ఈ డ్రోన్ స్ప్రేయింగ్ 400 మీటర్ల పైకి వెళుతుందని అదేవిధంగా ఒక్కసారి బ్యాటరీ ఫుల్ చార్జింగ్ ఉన్న ఎడల సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలో మలేరియా నిర్మూలన కొరకు ప్రతి మండలానికి సంబంధించిన గ్రామాలలో ఎక్కడికక్కడ మలేరియా స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిణి జ్ఞానశ్రీ, అడిషనల్ డిఎం & హెచ్ఓ జి.శిరీష, డివిఎల్డిఓ కె.కోటేశ్వరరావు, ఎంపీడీవో పి.జయంతి, సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఏఎంఓ శ్రీనివాసరాజు, మలేరియా కోఆర్డినేటర్ చంటిబాబు, పంచాయతీ కార్యదర్శులు, రమేష్, సుధా ప్రకాష్, సబ్ యూనిట్ అధికారులు, ఎంపీహెచ్ఏలు పాల్గొన్నారు.

## ఈ నెల 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : ఈ నెల 28వ తేదిన శనివారం ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

# అక్రమ కట్టడాలు, మైనింగులు, రిసార్ట్స్ తొలగించాలి



– సిసిఎఫ్‌కు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఫిర్యాదు

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని అటవీ భూముల్లో గిరిజనేతర్ల అక్రమ కట్టడాలు, వ్యాపారాలు, మైనింగ్‌లు, రిసార్ట్స్ తొలగించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో అటవీశాఖ సిసిఎఫ్ కు ఫిర్యాదు చేసారు. బుధవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వారిని కలిసి ఈమేరకు ఫిర్యాదు చేసామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని అటవీశాఖకు సంబంధించిన భూములను నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకొని అనేక అక్రమ కట్టడాలు, ఇతర వ్యాపారాలు చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ చింతూరు అటవీశాఖకు సంబంధించిన (సిల్వర్ జూబ్లీ పార్క్) స్థలాన్ని నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకొని స్థిర నివాసాలు, వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా రంపచోడవరం డివిజన్ పరిధిలోని నర్సాపురం, బొర్నగూడెం, బి రామన్నపాలెం లో నల్లరాయి క్వారీలు, గంగవరం మండలంలోని నెల్లిపూడి, చొప్పరపాలెం గ్రామంలోని అక్రమ గ్రెనేట్ మైనింగ్, అడ్డతీగల మండలంలోని వై.రామవరం రోడ్డు వైపు దుప్పులపాలెం సమీపంలోని రంగురాళ్ల క్వారీలకు అటవీశాఖ అనుమతులు లేవని, స్థానిక ఆదివాసులను అడ్డుపెట్టుకొని అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తున్నారని సిసిఎఫ్ కి తెలియపరిచారు. అలాగే దేవీపట్నం మండలంలోని అక్రమ కలప రవాణా, గ్రావెల్ (మట్టి) రవాణా భారీ స్థాయిలో జరుగుతున్నాయని, వీటిపై స్థానిక అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని, మారేడుమిల్లిలో గిరిజనేతర్లు స్థానిక అధికారులు సహకారంతో వెదురు బొంగులు కొట్టి బొంగు చికెన్ వ్యాపారం విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని, వీరికి ఎటువంటి అనుమతులు లేవని, తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదివాసులకు మాత్రమే బొంగు చికెన్ వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలని సిసిఎఫ్ ను కోరడం జరిగింది. పాఠశాలలలో, హాస్టల్స్‌లలో గ్యాస్ ద్వారా వంటలు నిర్వహించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, పాఠశాల హాస్టల్స్ యాజమాన్యాలు గ్యాస్ ద్వారా వంటలు చేయనీయకుండా అటవీ కలప ద్వారా వంటలు చేస్తున్నారని, దీని వల్ల అడవి అంతరించిపోతుందని తెలియజేశారు. అంతేకాక పర్యాటక ప్రాంతాల్లో అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం నిబంధనలు ఉన్నప్పటికీ ఆకతాయిలు భద్రాచలం, సీలేరు, పాడేరు రోడ్డు మరియు భద్రాచలం–రాజమండ్రి జాతీయ రహదారులపై, అడవులలో ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు, మందు సీసాలు పారివేస్తున్నారని, దీని మూలాన పర్యావరణ కాలుష్యంతో పాటు అడివిలో నివసించే జీవజాలానికి హాని కలుగుతుందని తెలియజేశారు. అలాగే అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్ లలో అనేకమంది ప్రాణాలు పోతున్నాయని దీనికి కారణం మైనింగ్ నిర్వహకుల నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీసీఎఫ్ తెలియజేసారన్నారు. అలాగే అటవీ సంరక్షణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు అటవీశాఖతో కలిసి పనిచేయాలని, పర్యావరణాన్ని రక్షించాలని, అడవులు అంతరించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రజల భాగ్యస్వామ్యంతోనే ప్రకృతిని కాపాడుకోగలమన్నారు. సిసిఎఫ్ ని కలిసినవారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తో పాటు రంపచోడవరం డివిజన్ నాయకులు పీట ప్రసాద్ ఉన్నారు.

# జిల్లా పరిషత్ సీఈవో బంగ్లా ఆధునికరించిన భవనాన్ని బ్లైండ్ హోమ్‌కు కేటాయింపు



కాకినాడ, మేజర్ న్యూస్ : అతి ముఖ్యమైన ప్రాంతంలో బ్లైండ్ హోమ్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఏ అవసరం ఉన్న పది నిమిషాలలో ఇక్కడికి వచ్చి సహాయం చేసేందుకు అవకాశం ఉంటుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. బుధవారం కాకినాడ కర్ణం గారి జంక్షన్ సమీపంలో గల జిల్లా పరిషత్ సీఈవో బంగ్లా ఆధునికరించిన భవనాన్ని బ్లైండ్ హోమ్‌కు కేటాయించి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ ఇంత మంచి ప్లేస్‌లో బ్లైండ్ హోమ్‌కి ఈ భవనాన్ని కేటాయించిన జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్‌కి, జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ బిల్డింగును ఆధునీకరించడానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఐఏఎస్ అధికారి చల్ల భీమేశ్వరరావుకి, వారి సతీమణి నిర్మలమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చల్ల భీమేశ్వరరావు 1958 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి అని, ఆయన ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని, ఆయన సహృదయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బ్లైండ్ హోమ్‌కు సిఎస్ఆర్ నిధులతో కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు మంచాలు, బెడ్లు, దిండ్లు, ట్రంకు బాక్సులను సమకూర్చడం జరిగిందని వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ భవనంలో ఐదు ఏసీలు అవసరం ఉందని, వాటిని కూడా కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ భవనంలో 47 మంది ఉంటారని వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ భవనాన్ని అంధులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ భవనాన్ని ఆధునీకరించడానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఐఏఎస్ అధికారి చల్లా భీమేశ్వరరావు మాట్లాడుతూ విజువల్ ఇంపెడ్ కు ఈ భవనాన్ని ఆధునికరించి ఇచ్చే అవకాశం రావడం చాలా అరుదు అని, ఇలాంటి అవకాశం నాకు ఇచ్చినందుకు కాకినాడ జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. బ్లైండ్ హోమ్‌కు ఆర్థిక సహాయం చేసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందులతో ఆయన మాట్లాడి వారి యొక్క కష్టసుఖాలను తెలుసుకున్నారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, మానవత్వం ఎక్కువ ఉన్న సి.బి.రావుకి ధన్యవాదాలు తెలిపారు. అంధులకు ఇటువంటి భవనాన్ని ఆధునికరించి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్సీ అన్నారు. వీరికి ఏ అవసరం ఉన్న వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ అంధులకు ఈ భవనం కేటాయించాలని జిల్లా కలెక్టర్ సంకల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాకినాడ నగరానికి మధ్యలో ఈ భవనం ఉందని, అన్నిటికీ అనుకూలమైన ప్రాంతమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ భవనాన్ని ఇంకా అభివృద్ధి చేసి అందులో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సంస్థ సెక్రటరీ వై.డి. రామారావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో జి.ఎస్.రాంగోపాల్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ సిఎస్ఆర్ సీనియర్ మేనేజర్ పి.వంశీకృష్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడిఏ వై.శ్రీనివాసులు, లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డి.రామ సుబ్రహ్మణ్యం, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి. రెడ్డి, పలువురు అధికారులు, అంధులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులు, బెడ్ రీడన్ కార్డుదారులకు 26వ తేదీ నుండే రేషన్ డోర్ డెలివరీ

– అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశం



కాకినాడ, మేజర్ న్యూస్ : జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లాలోని చౌక దుకాణాల డీలర్లు, పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దారులు, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, మరియు జిల్లాలో గల పౌర సరఫరా శాఖ అధికారులందరితో సమావేశం నిర్వహించినారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, బెడ్ రీడన్ కార్డుదారులందరికీ 26–06–2025 తేదీ నుండే డోర్ డెలివరీ ప్రారంభించవలసినదిగా ఆదేశించారు. ప్రతి ఒక్క చౌక దుకాణ డీలరు వారికి సంబంధించిన కార్డుదారులకు డోర్ డెలివరీ చేసినట్లయితే వారికి ముందుగానే సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. డోర్ డెలివరీ కోసం ప్రత్యేకంగా సచివాలయం నుండి ఒక అధికారిని, గ్రామ రెవిన్యూ అధికారిని సక్రమంగా అమలు అయ్యే విధంగా ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ–కెవైసి పెండింగ్ ఉన్న కార్డుదారుల కుటుంబ సభ్యులందరూ త్వరితగతిన ఈ–కెవైసి పూర్తి చేసుకోవాలని, ప్రతిఒక్క డీలరు వారి యొక్క ఈపాస్ నందు సదరు కార్డుదారుల కుటుంబ సభ్యుల ఈకేవైసీ పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. పౌరసరఫరా డిప్యూటీ తాసిల్దారులకు రేషన్ కార్డుల దరఖాస్తులను రెండు మూడు రోజులలో పెండింగ్ లేకుండా పూర్తి చేయవలెనని మరియు తాసిల్దార్ లాగిన్ లో ఉన్న అన్ని రేషన్ కార్డుల యొక్క డిజిటల్ సిగ్నేచర్ ఎప్పటికప్పుడు పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని రాహుల్ మీనా ఆదేశించారు.కాకినాడ జిల్లా పౌర సరఫరా అధికారి ఆర్.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ డీలర్లు అందరూ లిఫ్టింగ్ పూర్తి చేసుకోవాలని, సరైన తూకంతో మాత్రమే సరుకులను తీసుకొని, రసీదు పొందవలెనని, కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయవలెనని తెలిపారు.

## 27న విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ ట్రీ కటింగ్‌లో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణ పరిధిలో గల కొత్తపేట, వ్యాపారపుంత, సినిమాసెంటర్, గౌరీకోనేరు, ఆర్.బి.పట్నం రోడ్, శివాలయం వీధి, సుబ్బయ్యపేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ఐదు దశాబ్దాలు గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందించి ప్రజలు మన్ననలను పొందిన డాక్టర్ వెంకయ్య మృతి



కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం గ్రామానికి చెందిన డాక్టర్ వెంకయ్య మంగళవారం నాడు భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. డాక్టర్ వెంకయ్య ఈ ప్రాంతంలో 1976 నుండి గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్నారు. కూనవరం, విఆర్‌పురం మండల ప్రజలకు ఎంబీబీఎస్ డాక్టర్‌గా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు డాక్టర్ వెంకయ్య మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తపరిచారు.

# కాకినాడ నగరంలో ఘనంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి పుట్టినరోజు వేడుకలు





**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబు పుట్టినరోజు పురస్కరించుకొని కాకినాడ నగరంలో నగర కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి కొండబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఎన్టీఆర్ బస్ సెంటర్ నందు గద్దం పూర్ణ చంద్రశేఖర్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. చిట్నీ ద్వారా సరస్వతి ఆధ్వర్యంలో కల్పనా సెంటర్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోల్డ్ మార్కెట్ సెంటర్ నందు బొచ్చు శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంబటి చిన్న ఆధ్వర్యంలో ఆనంద థియేటర్ వద్ద, గుమ్మల చిన్న ఆధ్వర్యంలో భానుగుడి సెంటర్ నందు, నిమ్మగడ్డ జగదీష్ ఆధ్వర్యంలో ఈట్ స్ట్రీట్ నందు, డైరీ ఫారం సెంటర్, దుమ్ములపేట నందు స్థానిక నేతలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ నగర తెలుగుదేశం ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు, కాకినాడ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, సీనియర్ తెలుగుదేశం నాయకులు టిఎన్టియుసి ప్రెసిడెంట్ గదులు సాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదులు సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు మాట్లాడుతూ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రతి ఏటా తన పుట్టినరోజు వేడుకలకు ఎప్పుడూ దూరంగా ఉండటం జరుగుతుందని, కానీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు శాసనసభ్యులు కొండబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, మన కాకినాడ సిటీ ఎమ్మెల్యే ఒక గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని, ఆయన చేసే పనులు దానాలను ఎదుటి వ్యక్తులకు చెప్పుకోరని, సమాజ సేవ ద్వారా ఎంతో మందిని ఆదుకుంటున్నారని అటువంటి వ్యక్తి మన కాకినాడ ప్రజలకు ఎమ్మెల్యేగా ఉండడం మన అదృష్టమని, అటువంటి వ్యక్తి అడుగుజాడల్లో మేము అందరం నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి బాలాజీ, పంతాడి రాజు, బచ్చు శేఖర్, చింతకాయల రవి, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, గాదె శివరామకృష్ణ, గోపిశెట్టి బూరయ్య, పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నంశెట్టి గోవిందు, బొడ్డు సద్గురు, ఎరిపిల్లి రాము, బలసాడి రంగారావు, తాజుద్దీన్, మల్లాడి గంగాధరం, నల్లూరి శ్రీనివాసరావు, చోడుపిల్లి సతీష్, మేడిశెట్టి ఈశ్వరరావు, మూగు రాజు, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

## -వైస్ చైర్మన్ తమలంపూడి



**అనపర్తి, మేజర్ న్యూస్** : తొలకరి సాగు సమీపిస్తున్న తరుణంలో రైతులకు సాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి అన్నారు. గతంలో కడియం లాకుల వద్ద నుండి వేట్లపాలెం వరకు ఇరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం జరిగిందని, ఇంకా మిగిలి పోయిన గుర్రపు డెక్క వల్ల ధవిళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ నుండి అధిక మొత్తం లో నీరు విడుదల చేసినప్పటికి అక్కడక్కడా ఉన్న గుర్రపు డెక్క అడ్డు తగిలి నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కడియం లాకుల నుండి వేట్లపాలెం వరకు మిగిలి ఉన్న గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు మొదలుపెట్టడం జరుగుతుందని అన్నారు. బుధవారం వైస్ చైర్మన్ తనంపూడి సుధాకర్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ ఆనంద్ కుమార్ , ఎ ఈ షైనీ , మరియు సిబ్బంది తో కలసి ఎర్ర కాలువ మొత్తం పరిశీలించి ఈనెల 27 వ తేది శుక్రవారం నుండి కడియం లాకుల నుండి సామర్లకోట వరకు మిగిలి పోయిన గుర్రపు డెక్క మరియు వ్యర్థాలు తొలగింపు కార్యక్రమం మొదలు పెట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# భూ పరిపాలన అంశాల పట్ల ప్రత్యేక ఫోకస్ పెట్టి పనిచేయాలి



**అమలాపురం, మేజర్ న్యూస్** : భూ పరిపాలన అంశాల పట్ల ప్రత్యేక ఫోకస్ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీవో ఎంఎస్ నెంబర్ 30 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ, అందరికీ ఇండ్లు, నూతన కోర్టు భవనాలు, న్యాయమూర్తుల క్వార్టర్ల నిర్మాణానికి భూసేకరణ, కౌలు రైతాంగానికి రుణ అర్హత కార్డులు జారీ, ఆన్లైన్ కస్టమర్ రిలేషన్ మేనేజ్మెంట్ ద్వారా భూ సంబంధిత కోర్టు కేసుల పరిష్కార స్థితిగతులు పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆన్లైన్ పెండింగ్ కేసులు రెండింటి పైన దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు గైకొనాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ముందుగా వివిధ లేఔ ట్లలో ఎవరికి కేటాయించ కుండా మిగిలి ఉన్న ఖాళీ జాగాలను గుర్తించి అర్హులకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్ల మేర విస్తీర్ణం మేర కేటాయిం చాలని ఆదేశించారు. ఇంకను మిగిలి ఉన్న లబ్ధిదారులకు వివిధ రకాలుగా భూసేకరణ చేపట్టాలని సూచించారు. కోర్టు భవనాలు క్వార్టర్ల నిర్మాణం కొరకు భూసేకరణ ప్రక్రియను వేగవం తం చేసి భూమిని న్యా యశాఖకు బదలాయిం చాలని ఆదేశించారు. ప్రతి భూ సంబంధిత అంశాన్ని నిత్యం పర్య వేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు. జీవో నెంబర్ 30 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియపై అందిన దరఖా స్తులను విచారించి అర్హతల మేరకు క్రమబద్ధీక రించాలని ఆదేశించారు. వ్యవసాయ రెవిన్యూ విభాగాల సమన్వయంతో కౌలుదారులకు రుణ అర్హత కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేస్తూ అర్హులందరికీ న్యాయం చేకూర్చాలని సూచించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల లబ్దిని పొందడంలో లబ్ధిదారులకు ఉన్న సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి చిట్టచివరి లబ్ధిదారుల వరకు లబ్ధిని అందించి పథక ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. కుటుంబాలలో ఆస్తి భూముల విభజన జరగక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన రూ.50 లు రాయితీని సద్వినియోగం చేసుకొని సంక్షేమ ఫలాలు పొందే దిశగా పాటుపడాలన్నారు. పదో తరగతి వరకు విద్యార్థులకు తల్లికి వందనం లబ్దినీ చేకూర్చే దిశగా లబ్ధిదారులకు ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ప్రతి మండలానికి మూడు రోజులలో నివేశన స్థలాల మ్యాపింగ్ చేస్తూ ఇండ్ల స్థలాలు పంపిణీ ప్రక్రియను వేగిరపర్చాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది రేష్నలైజేషన్ ప్రక్రియను ఎంపీడీవోల సమన్వయంతో వేగవంతం చేస్తూ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కే.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, ఏడి సర్వే కే.ప్రభాకర్, ఎస్డిసిపి కృష్ణమూర్తి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న జగ్గంపేట ఎస్సై రఘునాధరావు



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన కాకినాడ జిల్లా జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావును కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ అభినందిస్తూ ప్రశంస పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి జాతీయ రహదారి మీదుగా అక్రమంగా గంజాయి రవాణా అడ్డుకట్ట వేసేందుకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ చేపట్టిన చర్యల్లో భాగంగా గంజాయి రవాణా పై ఇటీవల జగ్గంపేట సర్కిల్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో, గంజాయి రవణ ముద్దాయిలను అదుపులోకి తీసుకుని, అరెస్టు చేసే కేసులలో జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ అనంతరం ఎస్సై అభినందిస్తూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రఘునాధరావుకు పలువురు శుభాకాంక్షలు.

# రైతుల సహకారంతో పంట కాలువలు బోదులు అభివృద్ధి,

## -చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి



**ఆలమూరు, మేజర్ న్యూస్** : రైతులను సంఘటితం చేసి వారి సహకారంతో పంట కాలువలు పంట బోదులు అభివృద్ధి చేయటం జరిగిందని ఆలమూరు మండలం చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి తెలిపారు ఆలమూరు మండలం కలవచర్ల లో బుధవారం రైతులను సంఘటితం చేసి వారి సహకారంతో సుదీర్ఘ కాలంగా మూసుకుపోయిన పంట కాలువను తవ్వకాలు చేపట్టి పంట భూములకు సక్రమంగా సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎంపిక చేసిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావుల సహాయ సహకారాలతో ఈ ఏడాది పలు కాలువ లు డ్రైన్లు తవ్వకాలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. సుదీర్ఘ కాలంగా పంట కాలువలు అభివృద్ధి లేక సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సాగునీటి సంఘాలు ఏర్పాటుతో ముఖ్యంగా చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి కృషి అభినందనీయమని పలువురు రైతులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

# ఘనంగా ముగిసిన సర్పంచ్‌ల శిక్షణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : "మహిళ సాధికారతతోనే స్వపరిపాలన" అన్న అంశంతో సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో నిర్వహించిన 3 రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. రాజమండ్రి డివిజన్ లోని మహిళా సర్పంచులకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పలువురు సర్పంచి లు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఉపయోగకరంగా ఉండే పరిపాలన సంబంధ విషయాలు తమకు అర్థమయ్యేలా వివరించినట్టు చెప్పారు. ఈ శిక్షణ ద్వారా గ్రామ అభివృద్ధిలో తాము సైతం అంటూ ముందడుగు వేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా శిక్షణ ముగింపులో భాగంగా సర్పంచిలకు ప్రిన్సిపాల్ ప్రసాద్ చేతులమీదుగా సర్టిఫికెట్ల ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి రమణ, కోర్స్ కోఆర్డినేటర్ కె సుశీల, సీనియర్ ఫ్యాకల్టీ ఎస్ఎస్ శర్మ, అందరు ఫాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా



–సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీలు, సర్పంచులు

**పిఠాపురం, మేజర్ న్యూస్** : స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులపట్ల అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని పిఠాపురం మండల ఎంపీటీసీలు, సర్పంచులు ఆరోపించారు. బుధవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయంలో జరగవలసిన సర్వసభ్య సమావేశాన్ని అధికారులు హాజరు కాకపోవడంతో మండల ఎంపీపీ తో సహా ఎంపీటీసీలు, సర్పంచులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ... సర్పంచులు, ఎంపీటీసీలుగా ఉన్న తాము ఉత్సవ విగ్రహాలుగా మారామని, మండల పరిషత్ సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడం తమను అవమానించడమే అన్నారు. గత నాలుగేళ్లుగా అధికారులు ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి శాసన సభ్యునిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించడంతో పరిస్థితుల్లో మార్పు వస్తుందేమో అనుకున్నామని, కానీ ఎటువంటి మార్పు అధికారుల్లో కానరావడం లేదన్నారు. గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచు కి... గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలపై కనీస సమాచారం కూడా అందించడం లేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచినా నేటికి కూడా ఒక సమావేశానికి కూడా స్థానిక ఎమ్మెల్యే గాని, ఎంపీ గాని హాజరు కాలేదన్నారు. గ్రామంలో సమస్యలను సమావేశంలో చర్చించి పరిష్కరించుకుందామని వస్తే సమావేశానికి అధికారులు హాజరుకాక పోవడమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు కూటమి, ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి వాటిని పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వాటితో పాటు పంచాయతీలకు రావలసిన నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు,సర్పంచ్ లు బండి సుబ్బులు,కె రమణ బాబ్జీ,ముమ్మిడి మహాలక్ష్మి శేఖర్,వరలక్ష్మి,నల్లా రాంబాబు,ఎంపీటీసీ లు నాని బాబు,అడపా రఘు,జవ్వాది వాడపల్లి, అప్పాజీ, ఎం శ్రీనివాసరావు, కె సోమరాజు, అయ్యారావు, కర్ణీడి దుర్గాభవాని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**పిఠాపురం, మేజర్ న్యూస్** : సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ అందజేశారు. పిఠాపురం మండలం నరసింగపురం గ్రామానికి చెందిన రాయుడు మాణిక్యం రూ. 70, 000/- కోలంకకు చెందిన సూర్యనారాయణ కు రూ. 20,500/-, గట్టి సూర్యనారాయణ రూ. 20,524/- విరవాడ గ్రామానికి చెందిన సుంకర శేషగిరి రూ. 84,258/- పిఠాపురం పట్టణానికి 17 వ వార్డు కన్నూరి శ్రీదేవి రూ. 45,600/- 4వ వార్డు ఆలం లక్ష్మీపతి రావు రూ. 45000/- చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ... నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలతో ఇక్కట్లు



**సామర్లకోట, మేజర్ న్యూస్** : స్థానిక బ్రౌన్ పేట శివారులో ఉన్న కందకు ఏరియా ఇండ్లపై 11 కెవి వైర్లు ఉండడం వల్ల తరచూ ప్రమాదం జరుగుతున్నాయని బ్రౌన్ పేటకు చెందిన ఏరియా ప్రజలు బుధవారం ట్రాన్స్కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కు మరియు మరియు ట్రాన్స్కో ఏ ఈ రమేష్ కుమార్ బుధవారం వినతిపత్రం సమర్పించారు కందకు ఏరియా నివాసితులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా తమ ఇండ్లపై 11 కెవి విద్యుత్ వైర్లు ఉండడంతో తరచూ ప్రమాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు ముఖ్యంగా వర్షాలు వచ్చినప్పుడు గాలివానలు ఇచ్చినప్పుడు విద్యుత్ వైర్లు తగులుకొని మంటలు వ్యాపిస్తున్నాయని దీని కారణంగా భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు. విద్యుత్ వైర్లు ఇండ్లుమీద నుంచి తొలగించి మాకు న్యాయం చేయాలని బ్రౌన్ పేట కందకం ఏరియా నివాసితులు బులిపే పల్లయమ్మ కొల్లి కుమారి ధనలక్ష్మి గొల్లవిల్లి వీరన్న రమణమ్మ లక్ష్మి తదితరులు ట్రాన్స్కో అధికారులకు విన్నవించారు. దాంతో సంఘటన ప్రాంతాన్ని ట్రాన్స్కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ మరియు ఏఈ పీ రమేష్ కుమార్ లు విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. తగిన చర్యలు తీసుకుని ఉన్న ఇళ్ళు యజమానులకు న్యాయం చేస్తామని ట్రాన్స్ఫర్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ అది సంఘంలో బ్రౌన్ పేటకు చెందిన కందకు ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

# టెంట్ హౌస్ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**అనపర్తి, మేజర్ న్యూస్** : శ్రీ వీరులమ్మ లైటింగ్ & డెకరేషన్ టెంట్ హౌస్ & సౌండ్ సిస్టమ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పొలమూరు గ్రామంలో శ్రీ దేవి ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం వీరులమ్మ సప్లై & లైటింగ్ & సౌండ్స్ డెకరేషన్ యూనియన్ అధ్యక్షతన సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లైటింగ్, టెంట్ హౌస్ నిర్వహణ చాలా కష్టమైన పని అని, ప్రజలందరకు అందుబాటులో ఉంటూ వారి వారి ఫంక్షన్ లు తదితర వాటికి అవసరమైన లైటింగ్, టెంట్ హౌస్ తదితరు ఏర్పాటు చేసి వాటిపై వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. యూనియన్ సభ్యులు అందరూ కలిసి ఇంత ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం, అందరూ కలిసికట్టుగా నడుచుకోవడం చాలా సంతోషమని అన్నారు.

యూనియన్ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెంట్ హౌస్ యూనియన్ ప్రెసిడెంట్ చిలకల సుబ్బారావు మరియు రాజమండ్రి జిల్లా ప్రెసిడెంట్ బత్తుల రాజేశ్వర రావు కోనసీమ జిల్లా ప్రెసిడెంట సత్యనారాయణ టెంట్ హౌస్ ప్రసాద్ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ సిరి శ్రీను, సత్యా సౌండ్ వెంకటేశ్వరరావు, కొవ్వూరు కోటి వల్లి తదితర ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెంట్ హౌస్ & లైటింగ్ & సౌండ్ సిస్టమ్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ అధ్యక్షులు ఇతర కార్యవర్గాలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ద్రాక్షారామం లైటింగ్ చిన్న బాబు ప్రధాన పాత్ర పోషించారు. యూనియన్ సభ్యులందరూ కలిసి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని సన్మానించారు.

# హైకోర్టు ఆదేశాల పట్ల ఎఫ్.కె.పాలెం రైతులు హర్షం

**పిఠాపురం, మేజర్న్యూస్** : పిఠాపురం మండలం పాపిడి దొడ్డి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ జరపరాదని, ఒకవేళ తవ్వకాలు గనుక జరిగితే తక్షణమే నిలిపివేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసియుందని గ్రామానికి చెందిన పలువురు రైతులు, గ్రామస్తులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సర్పంచ్ ముమ్మిడి మహాలక్ష్మి శేఖర్, రైతులు ముమ్మిడి వెంకన్నబాబు,మలిరెడ్డి పల్లపురాజు, కోలా రవికుమార్, జవ్వాది కృష్ణ మాధవరావు, రామిరెడ్డి రామచంద్రుడు, జవ్వాది భాస్కరరావు, అనసూరి గోపి, ముమ్మిడి తాతికొండ, రెడ్డి సత్యనారాయణ, రామిరెడ్డి అప్పారావు, పాలికి సతీష్ తదితరులు ప్రకటన ద్వారా తెలియజేస్తూ... గ్రామంలో మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని, పాపిడిదొడ్డి చెరువు ఇప్పటికే చాలా లోతుగా ఉండడం వలన మరోసారి మట్టి గనుక తవ్వితే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, అక్రమ మట్టి తవ్వకాల వలన సాగునీరు అందక పొలాలన్నీ బీడు భూములుగా మారతాయని ఇరిగేషన్, మైన్స్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టర్ వారికి, పోలీసులకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. కాని గ్రామస్తులు, రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి మట్టి తవ్వకాలకు గ్రీన్సిగ్నల్ ఇవ్వడం చాలా విచారకరమన్నారు. తగు న్యాయం కోసం రైతులంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించగా... మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కోర్టు వారు ఆదేశాలు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి తవ్వకాలు జరుపుకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు. రైతు పొలం మేరకు చేసుకునే పేరుతో అనుమతి తీసుకుని జరిపిన మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేసి మట్టి మాఫియాపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు



HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATI

MAIN CASE No: W.P.No.14382 of 2025

PROCEEDING SHEET

| Sl. No. | DATE | ORDER | OFFICE NOTE |
|---|---|---|---|
| 21. | 25.06.2025 | TCDSJ<br>Notice before Admission.<br>Learned counsel for the petitioners is permitted to take out personal notice on respondent No.10 by registered post with acknowledgment due and file proof of service in the Registry.<br>It is the specific case of the petitioners that despite the fact that the time granted under proceedings dated 10.05.2025 issued by the Executive Engineer, Y.I. Division, Peddapuram, the 10th respondent is excavating silt from the subject lands.<br>In view of the same, the 6th respondent is directed to see that the 10th respondent does not excavate the silt from the subject lands.<br>Post the matter after four (4) weeks.<br>TCDSJ | |

## 27న గ్రీన్ సిటీ ఫీడర్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్** : పవర్పేట సెక్షన్ పరిధి లో 33/11కెవి పవర్పేట సబ్ స్టేషన్ లో ఉన్న మాదేపల్లి సెక్షన్ ఆధ్వర్యం లో ఉన్న 11కెవి గ్రీన్ సిటీ ఫీడర్ పరిధిలో గల హనుమాన్ నగర్, ఎన్టిఆర్ కాలనీ, గ్రీన్ సిటీ, పెదపాడు రోడ్, శివ నగర్, సాయి నగర్, గణేశ్ కాలనీ, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ, ఏరియా లైన్లో గల చెట్లు కొమ్మలు తొలగించుటకు ఈ నెల 27 శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్న ఒంటి గంట వరకు పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు.కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్‌వో సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్** : జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియలకు సహాయ, సహకారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా రెవెన్యూ అధికారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ప్రీరివిజన్ కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ అంశాలపై వివరించి, ఈ కార్యక్రమాలను సజావుగా పూర్తి చేసేందుకు అందరి సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1000 నుండి 1200 మంది ఉన్న పోలింగ్ స్టేషన్లు 584, 1200 మంది పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను 282 ఉన్నాయని, వీటిలో సుమారు 400 స్టేషన్లను ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. అలాగే పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. ఈ మేరకు ప్రస్తుతం జిల్లాలోని 1640 పోలింగ్ కేంద్రాలను ఈ నెల 30 తేదీన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు సందర్శించి పరిశీలన చేస్తారని, ఈ లోపు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తాము గమనించిన అంశాలను, అవసరమని భావించే మార్పులు, చేర్పులను వారికి తెలియజేస్తే వాటిని కూడా పరిశీలన చేస్తారన్నారు. క్షేత్ర పరిశీలన అనంతరం జూలై 7వ తేదీన పోలింగ్ స్టేషన్ల పునర్ వ్యవస్థీకరణ పై టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తారని, జూలై 12 నుండి 17వ తేదీ లోపు కేంద్రాల సెక్షన్లు, పార్టులు, బౌండరీలు, లొకేషన్ల అంశాలను నిర్ధారిస్తారన్నారు. అనంతరం జూలై 20వ తేదీన జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రకటించి, రాజకీయ పార్టీలకు ప్రతిపాదనలను వివరించి, జూలై 30 వ తేదీ వరకూ సూచనలు, అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. తదుపరి ఆగష్టు 2వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎంఎల్ఏలు, ఎంపి లతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా ప్రతిపాదనలపై చర్చిస్తారని, అవసరమైన సూచనలు, మార్పులను ఆగష్టు 5వ తేదీనాటికి పూర్తి చేసి ఎన్నికల కమీషన్ ఆమోదం కొరకు ప్రతిపాదిత జాబితాలను పంపుతారని తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్‌లో వివరాలను తెలియజేయాలని డిఆర్ఓ కోరారు.ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సిపి), ఎ.వి.వి.సత్యన్నారాయణ (జనసేన), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), ఎస్.అప్పారావు (బిఎస్పి), పి.కృష్ణ (ఐ ఎన్ సి), ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఎం.జగన్నాధం పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులు కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి



-పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్

**పెరవలి, మేజర్ న్యూస్** : వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ అన్నారు. పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా జూన్ 25వ తేదీ బుధవారం పెరవలి మండలం ముక్కామల గ్రామంలో హెల్త్ వెల్నెస్ సెంటర్లో జరిగిన ఫ్యామిలీ డాక్టర్స్ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రాజనాల ప్రసాద్ షుగర్, రక్తపోటు ఉన్న రోగులను పరీక్షించి వారికీ రక్త పరీక్షలు చేయించి వారికి తగిన మందులు ఇచ్చారు. సాధారణ వ్యాధులు ఉన్నవారికి మందులు ఇచ్చి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు.వాతావరణ మార్పులు కారణంగా వచ్చు వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజనాల ప్రసాద్ తోపాటు హెల్త్ అసిస్టెంట్ వెంకటపతి, ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ విధించిన చీకటి రోజులకు 57 సంవత్సరాలు పూర్తి



**తుని, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా తుని నియోజక వర్గం తునిలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి తుని శాఖ ఆధ్వర్యంలో చీకటి రోజులకు భారత దేశ అత్యవసర పరిస్థితికి 50 సంవత్సరాలు ఆనాటి పరిస్థితుల చరిత్రకు నేడు స్థానిక ఎస్.వి. డిగ్రీ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్.ఎస్.ఎస్. తుని వ్యవస్త ప్రముఖ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పాతరేసి, నియంతృత్వం రాజ్యమేలిన రోజు. దేశమంతా అధికార దాహం అనే చీకటితో నిండిన రోజు. స్వాతంత్రాన్ని కాలరాశి, రాక్షసత్వం రాజ్యమేలిన రోజు. వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజు కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీ. భారతదేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన దుర్దినం. ఎమర్జెన్సీని ఎత్తివేసేందుకు పాటుపడి, రాజ్యాంగ విలువలను కాపాడడానికి జైలలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ పరిరక్షణకు మనమందరం పాటుపడాలి. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరా గాంధీ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాలవల్ల దేశభద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ రాజ్యాంగంలోని 352 కింద ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. 1977 మార్చి 21 వరకు ఇది కొనసాగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి విభాగ్ కన్వీనర్ సత్యసాయి, కాకినాడ జిల్లా కన్వీనర్ చందు, సూర్య కుమార్, కృష్ణ, రాజా, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అత్యవసర పరిస్థితి దినం (ఎమర్జెన్సీ డే 1975 )



**సామర్లకోట, మేజర్ న్యూస్** : సామర్లకోట పట్టణంలో కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి దినం (ఎమర్జెన్సీ డే 1975 జూన్ 25) కార్యక్రమన్ని, సామర్లకోట బిజెపి పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు ఆధ్వర్యంలో ప్రతిభ విద్య నికేతన్ స్కూల్ లో సెమినార్ బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా బిజెపి నియోజకవర్గ,కార్యక్రమ ఇంచార్జ్ గోరకపూడి చిన్నయ్య దొర, జన సంఘ్ నాయకులు, సుంకవిల్లి బాపిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ అప్పటి 1975,కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలన, ఇందిరా గాంధీ యొక్క క్రూరత్వ, దుర్మార్గ చర్యలు, ప్రజలు పడిన యిబ్బందులు, ప్రజాస్వామ్య ఉల్లంగన చర్యలు, చీకటి కోణాలు గురించి, విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ సందర్భంగా జన సంఘ్ నాయకులు, బిజెపి సీనియర్ లీడర్ సుంకవిల్లి బాపిరాజు ని, చిన్నయ్య దొర, పూల మాలలు వేసి శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమం లో సామర్లకోట బిజెపి పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, పెద్దాపురం బిజెపి పట్టణ అధ్యక్షులు, బోలి శెట్టి రాంకుమార్, పెద్దాపురం రూరల్ బిజెపి పట్టణ అధ్యక్షులు పోతుల ప్రభాకర్, సామర్లకోట రూరల్ బిజెపి అధ్యక్షులు పెంకే పుష్పలత, నాయకులు పాల్గొన్నారు.

## 50వ రోజుకు చేరిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన సమ్మె బుధవారానికి 50వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, బాసిన భద్రరావు, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, అయ్యప్పస్వామి, కె.వెంకటరమణ, మలిపెద్ది వీరభద్రరావు, ఓ.సోనియా, సుంకర సత్తిరాజు, పచ్చిపాల శ్రీను, డి.సత్తిరాజు, అరుణ్, పాపారావు, బొమ్మన రవికుమార్, గజ్జి సతీష్, నాళం శివకుమార్, పూల ప్రశాంత్, జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర ఆలయ ఈఓగా సురేష్ బాబు



**కొత్తపేట, మేజర్ న్యూస్** : మండలంలోని మందపల్లి గ్రామంలో వేంచేసిన మందేశ్వర ఆలయ కార్యనిర్వాహణ అధికారిగా అసిస్టెంట్ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ ఆలయానికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఇంచార్జి గా బాధ్యతలు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సురేష్ బాబు రాజనగరం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. దేవస్థానం విస్తృత ప్రచారమునకు అందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.